# జనం వెలుగు

TELTEL/2023/87917

www.janamvelugu.com, janamvelugu2023@gmail.com

అనునిత్యం అక్షరసత్యం



విలేఖర్లు కావలెను

జనం వెలుగు న్యూస్ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా అన్ని ప్రాంతాలనుండి జిల్లా మరియు మండల విలేఖరులు కావలెను


ఆసక్తి కలవారు వెంటనే సంప్రదించండి

9603322119



తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 02 | సంచిక : 329 | గురువారం 20 - 02 - 2025 | ఎడిటర్ : సీతార్ల సురేష్ | పేజీలు : 8 | వెల : 6 /-


## నేడు ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం




**జనంవెలుగు, హైదరాబాద్:–** ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 20న నిర్వహించబడుతుంది. చట్టపరంగా ఎలాంటి వివక్షత, తారతమ్యం లేకుండా ప్రజలందరికి సమన్యాయం జరగాలని ఐక్యరాజ్య సమితి పిలుపునిచ్చిన రోజుకు గుర్తుగా ఈ దినోత్సవం జరుపుకుంటారు. పేదరికం, నిరుద్యోగం వంటి సమస్యలను అధిగమించడానికి చేయవలసిన కృషికోసం ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం జరుపుకోవాలన్న ప్రతిపాదనను 2007, నవంబరు 26న జరిగిన ఐక్యరాజ్యసమితి ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశం, ఎ/ఆర్ఈఎస్/62/10 పై తీర్మానించగా 2009, ఫిబ్రవరి 20న తొలిసారిగా ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం జరుపబడింది.

### విధులు...

సామాజిక న్యాయాన్ని ప్రోత్సహించవలసిన అవసరాన్ని గుర్తించి పేదరికం, లింగ సమానత్వం, నిరుద్యోగం, మానవ హక్కులు, సామాజిక రక్షణ వంటి అనేక సమస్యలను పరిష్కరించేందుకు ప్రయత్నించడం అంతర్జాతీయంగా వివిధ దేశాల మధ్య స్నేహ బాంధవ్యాలు ఏర్పాటుచేయడం, సామరస్య వాతావరణం సాధించడం, వివిధ దేశాలమధ్య సమాన ప్రాతిపదికపై సంబంధాలు నెలకొల్పడం విలువలు, స్వేచ్ఛ, వ్యక్తి గౌరవం, భద్రత, ఆర్థిక సామాజిక పురోభివృద్ధి వంటి ప్రాథమిక అంశాల విషయంలో ఎటువంటి వివక్షత పాటించకుండా సామాజిక న్యాయం అమలయ్యేలా చూడడం.

## ఎటిఎం కార్డ్ సైజులో కొత్త రేషన్ కార్డు?

**పలు డిజైన్‌లను సిఎంకు చూపించిన అధికారులు**

**ఈ కార్డుల కోసం షార్ట్ టెండర్లను పిలిచేందుకు ప్రభుత్వం సిద్ధం**

**కార్డుల పంపిణీపై వేగం పెంచిన ప్రభుత్వం**




**జనంవెలుగు, హైదరాబాద్ ఫిబ్రవరి 19:–** రాష్ట్ర ప్రభుత్వం కొత్త రేషన్‌కార్డులపై వేగం పెంచింది. అందులో భాగంగా కొత్త రేషన్ కార్డులు ఎలా ఉండాలి, డిజైన్లు, రేషన్ కార్డులపై ఫ్యామిలీ ఫొటోలు ఉండాలా? వద్దా అనే వాటిపై సిఎం రేవంత్ రెడ్డితో అధికారులు చర్చిస్తున్నారు. ఒకవేళ కుటుంబసభ్యుల ఫొటోలు లేకపోయినా కుటుంబ సభ్యుల పేర్లు మొత్తం ఇందులో ఉంటాయని అధికారులు పేర్కొంటు న్నారు. కార్డు వెనుకవైపు అడ్రస్, రేషన్ షాపు నెంబర్, ఇతర వివరాలు కూడా ఉంటాయని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. తమిళనాడు, కేరళ లాంటి తదితర రాష్ట్రాల్లో రేషన్ కార్డు తరహాలో ప్రభుత్వం ఇక్కడ రేషన్‌కార్డు తీసుకురాబోతున్నట్లుగా సమాచారం. ఈ నేపథ్యంలోనే పాత కార్డుల్లా కాకుండా స్మార్ట్ కార్డు రూపంలో ఏటిఎం కార్డు సైజులో అందజేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్టుగా తెలిసింది. ఈ మేరకు కార్డుల డిజైన్‌ను అధికారులు రెడీ చేస్తున్నారు. ఒకవైపు సిఎం ఫొటో, మరోవైపు పౌరసరఫరాల శాఖ మంత్రి ఫొటో, మధ్యలో ప్రభుత్వ లోగో ఉంటుందని అధికారికవర్గాల సమాచారం. ఇప్పటికే పలు రేషన్ కార్డు డిజైన్లను అధికారులు సిఎంకు చూపించారు. అయితే, ముందుగా లక్ష కొత్త రేషన్ కార్డులు ఇచ్చేందుకు అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. వీటి కోసం షార్ట్ టెండర్లు పిలిచేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ప్రజాపాలన, గ్రామసభలు, మీసేవ, కులగణనలో దరఖాస్తులు చేసుకున్న అర్హులకు కొత్త రేషన్ కార్డులు ఇచ్చేందుకు సిద్ధమవుతోంది. ఎన్నికల కోడ్ లేని జిల్లాల్లో రేషన్ కార్డుల పంపిణీకి ఏర్పాట్లు చేస్తోంది. ముందుగా కోడ్ లేని జిల్లాల్లో కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని సిఎం ఆదేశించిన నేపథ్యంలోనే అధికారులు ఆ దిశగా ఏర్పాట్లు చేస్తున్నారు.

## కేటీఆర్, హరీష్ రావు సర్వేలో పాల్గొన్నాలి మంత్రి పొన్నం ప్రభాకర్



**జనంవెలుగు, హైదరాబాద్:–** తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన మేధావులు బలహీన వర్గాల నాయకులు, ప్రొఫెసర్లు వివిధ స్థాయిల్లో ఉన్న అందరి విజ్ఞప్తి మేరకు కుల గణన లో నమోదు చేసుకొని వారికి మరో అవకాశం ఇవ్వడం జరిగిందని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. వారికి 16 వ తేది నుండి 28 వ తేదీ వరకు ఇప్పటి వరకు కుల సర్వే లో పాల్గొనకుండా సమాచారం ఇవ్వని వారు ఎన్రోల్ చేసుకోవాలి. మూడు పద్ధతుల్లో కుల సర్వే లో సమాచారం ఇవ్వడానికి అవకాశం ఇవ్వడం జరిగింది. దయచేసి తెలంగాణ సమాజంలో కుల సర్వేలో నమోదు చేసుకొని వారు సమాచారం ఇవ్వనివారు సమాచారం ఇవ్వమని తెలంగాణ ప్రభుత్వం పక్షాన ప్రతి ఒక్కరికి విజ్ఞప్తి చేస్తున్ననని అన్నారు. కుల సర్వే కి ఆనాడు విజ్ఞప్తి చేసిన వారు విమర్శలు చేసిన వారు ఇప్పుడు మిస్ అయిన వారందరినీ మోటివేట్ చేపించి సర్వే లో భాగస్వాములు అయ్యేవిదంగా చూడాలని తెలంగాణ మేధావులకు విజ్ఞప్తి చేస్తున్న బాధ్యత గల ప్రతిపక్షంగా పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ఈ ఎజెండా తీసుకొని ఎవరైతే తెలంగాణ కుల సర్వే లో పాల్గొనలేదో ముందుగా మీరు, కేటీఆర్, హరీష్ రావు గానీ సర్వేలో పాల్గొని పార్టీ పక్షాన బలహీన వర్గాల పక్షాన సానుకూలంగా ఉన్నామని చెప్తూ నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నానని అన్నారు. అవి చేయకుండా విమర్శలకే పరిమితం అయితే తెలంగాణ బలహీన వర్గాలు చూస్తూ ఊరుకోవు. మరొకసారి తెలంగాణ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్న..ఇప్పుడు ఇస్తున్న అవకాశాన్ని వినియోగించుకోవాలి. సర్వే లో భాగస్వామ్యులై తెలంగాణ జనాభా లెక్కల్లో ఉండే విధంగా చూసుకోవాలని అన్నారు.

## రేవంత్ రెడ్డి సోదరుడికి ప్రభుత్వ మర్యాదలా ?




**జనంవెలుగు, హైదరాబాద్:–** వార్డు మెంబర్ కూడా కాని రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతిరెడ్డికి కలెక్టర్ సలాం కొట్టొచ్చు. పోలీసులు ఎస్కార్ట్ ఇవ్వొచ్చు. ఆయన కళ్యాణలక్ష్మి చెక్కులు పంచొచ్చు అని బీఆర్ఎస్ నేత కేటీఆర్ వ్యాఖ్యానించారు. బుధవారం నాడు అయన ఎక్స్ లో ప్రకటన చేసారు. తిరుపతి రెడ్డి అభివృద్ధి పనులకు శంకుస్థాపన ప్రారంభోత్సవాలు చేయొచ్చు . ఆయనకు పాఠశాల విద్యార్థులను నడి ఎండలో నిలబెట్టి పూలుచల్లి స్వాగతం పలకొచ్చు. వారితో ఆయనకు అధికార యంత్రాంగం దగ్గరుండి సెల్యూట్ కొట్టించవచ్చు. ఏ అర్హత లేకున్నా అధికారిక వేదికపై కలెక్టర్ ను వెనక్కు నెట్టి వేదికను పంచుకోవచ్చు, పొంగులేటి పుట్టిన రోజున విద్యార్థులను ఎండలో నిలబెట్టి శుభాకాంక్షలు తెలియజేయవచ్చని అన్నారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క సతీమణికి ఎస్కార్ట్ సదుపాయం కల్పించవచ్చు. కానీ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, 14 ఏండ్లు అహింసాయుత పోరాటంతో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, తెలంగాణ ఆత్మగౌరవాన్ని నిలబెట్టి, అస్థిత్వాన్ని చాటిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజున విద్యార్థులకు మిఠాయిలు పంచితే తప్పా అని ప్రశ్నించారు. కేసీఆర్ పుట్టిన రోజు వేడుకలు చేస్తే సరూర్ నగర్ పాఠశాల హెడ్ మాస్టర్ ను సస్పెండ్ చేస్తారా? కెసిఆర్ పుట్టిన రోజున హైదరాబాద్ ఫ్లెక్సీలు కడితే చించేస్తారా? ఐఏఎస్, ఐపీఎస్ లంటే గౌరవం లేదు. సహచర మంత్రుల మీద నమ్మకం లేదు. అత్యున్నత పదవిలో ఉండి ఇంత అభద్రతా భావమా సిగ్గు సిగ్గు అని వ్యాఖ్యానించారు.

## మొదటి ప్రాధాన్యత గెలుపు సాధ్యమా

**జనంవెలుగు, కరీంనగర్, ఫిబ్రవరి 19:–** పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గం పరిధిలోని కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలు ఉన్నాయి. వీటి పరిధిలో 3,41,313 మంది ఓటర్లు ఉన్నారు. ఉపాధ్యాయ నియోజకవర్గం పరి ధిలో 25,921 మంది ఓటర్లు ఉన్నారు. పట్ట భద్రుల నుంచి మొదటి ప్రాధాన్యతతో అభ్యర్థి గెలవాలంటే ఒక లక్షా 71 వేల ఓట్లు అభ్యర్థికి రావాల్సి ఉంటుంది. పట్టభద్రుల బరిలో 56 మంది అభ్యర్థులు పోటీలో ఉ న్నారు. జాతీయ, రాష్ట్ర పార్టీల నుంచి 10 మంది బరిలో ఉన్నారు. ప్రతి అభ్యర్థి తమకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని ఓట ర్లను అభ్యర్థిస్తున్నారు. గతంలో కంటే ఈసా రి ఓట్ల సంఖ్య పెరగడంతో మొదటి ప్రాధా న్యతపై గెలవడం కత్తిమీద సామే. ఎందు కంటే కాంగ్రెస్, బీజేపీ, బీఎస్పీ పార్టీ అభ్య ర్థులతోపాటు పలువురు స్వతంత్ర అభ్యర్థు లు ఈ ఎన్నికలను సవాల్ గా తీసుకుని ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రస్తుత పరిస్థితు లను చూస్తే అభ్యర్థుల విజయావకాశాలు రెండవ ప్రాధాన్యత ఓట్ల మీదే ఆధారపడ నుంది. మొదటి ప్రాధాన్యతలో 51 శాతం ఓట్లు రాకుంటే రెండవ ప్రాధాన్యత ఓట్లు, కింది అభ్యర్థి నుంచి లెక్కిస్తూ ఎలిమినేట్ చేస్తుంటారు. ఇలా లెక్కింపు చేస్తున్న సమ యంలో 51 శాతం దాటినవారు గెలుపొంది నట్లు ప్రకటిస్తారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గంలో కూడా మొదటి ప్రాధాన్య తతో గెలవడం ప్రస్తుతం ఉన్న పోటీని బట్టి చూస్తే అసాధ్యమనే చెప్పవచ్చు. ఈ రెండు నియోజకవర్గాల్లో సైలెంట్ ఓటింగ్ జరిగితే మాత్రం అభ్యర్థులు మొదటి ప్రాధాన్యత తోనే గెలుపొందే అవకాశాలు ఉన్నాయి. ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీజేపీలు తమ అభ్యర్థుల గెలుపును సవాల్ తీసుకుని విస్తృత ప్రచారం చేస్తుండడంతో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం సాధారణ ఎన్నికల ప్రచారాన్ని మరిపిస్తున్నది. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కరీంనగ ర్ ఉమ్మడి జిల్లా ఓటర్ల పాత్ర కీలకం కానుం ది. దాదాపు సగం ఓట్లు ఉమ్మడి జిల్లా పరిధిలోనే ఉన్నాయి. ఇందులో జగిత్యాల జి ల్లాలో 35,281 ఓట్లు, పెద్దపల్లి జిల్లాలో 31,037 ఓట్లు, కరీంనగర్ జిల్లాలో 71,545 ఓట్లు, రాజన్న సిరిసిల్ల జిల్లాలో 22,397 ఓ ట్లు ఉన్నాయి. ఇక్కడి ఓట్లే కీలకం కానుండ డంతో అభ్యర్థులు కరీంనగర్ ఉమ్మడి జిల్లా ను కలియ తిరుగుతూ ఆత్మీయ సమ్మేళనా లు నిర్వహిస్తూ విస్తృత ప్రచారం చేస్తున్నారు.

## పాస్‌పోర్టు రెన్యువల్ చేయించుకున్న మాజీ సిఎం కెసిఆర్



**జనంవెలుగు, హైదరాబాద్ ఫిబ్రవరి 19:–** అసెంబ్లీ ఎన్నికల్లో పరాజయం తర్వాత మాజీ ముఖ్యమంత్రి, భారాస అధినేత కెసిఆర్ అంతగా బయట కనిపించడం లేదు. పార్టీ కార్యకలాపాలన్ని ఆయన తన ఇంటి నుంచే నిర్వహిస్తున్నారు. అయితే తాజా కెసిఆర్ సికింద్రాబాద్ పాస్‌పోర్టు ఆఫీస్‌లో కనిపించారు. తన పాస్‌పాస్ట్ గడువు తేదీ ముగియడంతో ఆయన దాన్ని రెన్యువల్ చేయించుకున్నారు. ఆ తర్వాత అక్కడి నుంచి ఆయన తెలంగాణ భవన్‌కు వెళ్లారు. దాదాపు 7 నెలల విరామం తర్వాత కెసిఆర్ తెలంగాణ భవన్‌కు వెళ్లడం విశేషం. ఇందుకు కారణం లేకుండా పోలేదు. కొన్నిరోజుల్లో భారాస రజతోత్సవ వేడుకలు జరుగనున్నాయి. ఈ క్రమంలో ఆయన పార్టీ భవిష్యత్ కార్యాచరణపై నేతకు దిశానిర్ధేశం చేసారు.. కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై, పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలపై ఒత్తిడి తెచ్చేందుకు చేపట్టాల్సిన కార్యాచరణను ఆయన పార్టీ నేతలకు బోధించారు.

## భూమి వైపు దూసుకువస్తోన భారీ గ్రహశకలం నాసా శాస్త్రవేత్తలు వెల్లడి

**హ్యూస్టన్ ఫిబ్రవరి 19:–** అంతరిక్షంలో ఒక భారీ గ్రహశకలం భూమి వైపు దూసుకువస్తోందని నాసా శాస్త్రవేత్తలు వెల్లడించారు. 2023 డిసెంబర్‌లోనే ఆ గ్రహ శకలాన్ని గుర్తించామని, దానిని 2024 వైఆర్4గా వ్యవహరిస్తున్నామని వారు తెలిపారు. ఆ గ్రహశకలం భూమిని తాకే అవకాశం కేవలం ఒక శాతం ఉందని తొలుత అంచనా వేసిన శాస్త్రవేత్తలు తాజాగా ఆ ముప్పు రోజురోజుకూ పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. దాదాపు 40 మీటర్ల నుంచి 90 మీటర్ల పరిమాణంలో ఉన్న ఆ ఆస్టరాయిడ్ 2032 డిసెంబర్ 22న భూమిని తాకవచ్చునని వారు సూచిస్తున్నారు. ఈ ఏడాది జనవరి 29న మరొకసారి 2024 వైఆర్4 కదలికలను పరిశీలించగా భూమిని తాకే ప్రమాదం కేవలం ఒక శాతం ఉన్నట్లు తేలిందని వారు చెబుతున్నారు. అయితే, ఈ నెలలో జరిపిన పరిశోధనలో ఆ ముప్పు 3.2 శాతానికి పెరిగిందని వారు తెలిపారు. భారీ పరిమాణంలో ఉన్న ఆ గ్రహశకలం దాదాపు గంటకు 40 వేల మైళ్ల వేగంతో భూమి వైపుయ దూసుకువస్తోందని నాసా శాస్త్రవేత్తలు తెలియజేశారు. ఒక వేళ ఆ గ్రహశకలం భూమిని ఢీకొనకపోయినా, వాతావరణంలోకి ప్రవేశించిన తరువాత పేలిపోయినా ప్రభావం భారీగానే ఉంటుందని వారు సూచించారు. హిరోషిమాపై వేసిన అణుబాంబుతో పోలిస్తే 500 రెట్లు అధిక ప్రభావం ఉంటుందని వారు అంచనా వేశారు. గ్రహశకలం మార్గాన్ని పరిశీలించగా, అది నేరుగా పసిఫిక్ సముద్రంలో లేదా నార్తరన్ సౌత్ అమెరికా, అట్లాంటిక్ సముద్రం, ఆఫ్రియా, అరేబియన్ సముద్రం, దక్షిణాసియాలలో ఏదో ఒక చోట పడుతుందని గుర్తించినట్లు నాసా శాస్త్రవేత్తలు తెలియజేశారు. ఇక ఆ 2024 వైఆర్ 4 గ్రహశకలం భూమిని తాకు ముప్పు ప్రస్తుతానికి 2.8 శాతం ఉందని యూరో స్పేస్ ఏజెన్సీ వెల్లడించింది. ఆ గ్రహశకలం భూమిని తాకుతుందా లేదా గాలిలోనే పేలిపోతుందా అనే విషయమై స్పష్టత లేదని నాసా శాస్త్రవేత్తలు తెలిపారు. అవసరమైతే గ్రహశకలాన్ని అడ్డుకుని మధ్యలోనే పేల్చివేసేందుకు తగిన సమయం ఉందనరి వారు చెప్పారు. 2022లో నాసా అభివృద్ధి చేసిన డిమాన్‌స్ట్రేటెడ్ ఆస్టరాయిడ్ డిఫ్లెక్షన్ టెక్నాలజీ (డార్ట్)తో ఆ గ్రహశకలాన్ని దారి మళ్లించవచ్చునని కూడా వారు సూచించారు.

## చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాలు




**జనంవెలుగు, భీంగల్ :–** భీంగల్ పట్టణంలో బుధవారం రోజున చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. నందిగల్లీలో గల శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలతో అలంకరించి శివాజీ మహారాజ్ కు జై అంటూ నినాదాలు చేస్తూ పట్టణ ప్రజలకు అభినందనలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో యోగేశ్వర్ నర్సయ్య, కనికరం మధు, పీరి గంగాధర్ బోనగిరి శ్రీనివాస్, సంధ్యా రాజ్, బండారి నరేందర్, బండి నరసయ్య, దయ్య ప్రవీణ్, నిచ్చేమ్ నవీన్, బిజీ మోహన్, గంగాధర్, చిన్న నరసయ్య, లింబాద్రి, రాగి అజయ్, తోపారం సురేందర్ పాల్గొన్నారు.

# విద్యార్థులందరి ఆధార్ బయోమెట్రిక్ ను అప్ డేట్ చేయించాలి

## కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

**జనం వెలుగు, నిజామాబాద్, ఫిబ్రవరి 19 :** ఆయా పాఠశాలల్లోని విద్యార్థులందరి ఆధార్ బయోమెట్రిక్ ను అప్ డేట్ చేయించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సంబంధిత అధికారులను ఆదేశించారు. తద్వారా భవిష్యత్తులో జేఈఈ వంటి పరీక్షలు రాసే సమయంలో విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తవని సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో బుధవారం కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి ఆధార్ మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగింది. హైదరాబాద్ నుండి వీ.సీ ద్వారా డిప్యూటీ డైరెక్టర్ చైతన్య రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో ఐదేళ్లలోపు వయస్సు గల చిన్నారులు 61412 మంది, పదిహేను సంవత్సరాల వయస్సు గల వారు 40275 మంది ఆధార్ బయోమెట్రిక్ అప్ డేట్ పెండింగ్ లో ఉందని డీ.డీ చైతన్యరెడ్డి తెలిపారు. ఈ విషయమై కలెక్టర్ స్పందిస్తూ,






జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో విద్యార్థుల బయోమెట్రిక్ అప్ డేట్ కు చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ ను ఆదేశించారు. ఆయా పాఠశాలల వారీగా ముందస్తు సమాచారం అందిస్తూ బయోమెట్రిక్ అప్ డేట్ జరగని విద్యార్థులతో అప్ డేట్ చేయించాలన్నారు. ముందుగా నిజామాబాద్ నగరంలోని పాఠశాలల్లో ఈ ప్రక్రియను వెంటనే చేపట్టాలని, నెల రోజుల వ్యవధిలో అన్ని పాఠశాలల్లో విద్యార్థులందరి బయోమెట్రిక్ అప్డేట్ జరిగేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలన్నారు. కాగా, అప్పుడే పుట్టిన శిశువు మొదలుకుని ఐదేళ్ల లోపు చిన్నారులందరికి తప్పనిసరిగా తల్లిదండ్రులు ఆధార్ నమోదు చేసేలా జిల్లా యంత్రాంగం తరపున చొరవ చూపాలని డిప్యూటీ డైరెక్టర్ చైతన్య రెడ్డి కలెక్టర్ ను కోరారు. ఆధార్ సేవలలో సాంకేతిక సమస్యలు, ఇతర ఇబ్బందులను పరిష్కరించేందుకు జిల్లాలో మెగా క్యాంపు నిర్వహిస్తామని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, ఈ.డీఎం కార్తీక్, డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, లీడ్ బ్యాంకు మేనేజర్ అశోక్ చౌహాన్, డీడబ్ల్యుఓ రసూల్ బీ, డీఎస్సీడీఓ నిర్మల, పోస్టల్ అధికారి సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

# బాలుర మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్

## పోతంగల్ పీ.హెచ్.సీ పరిశీలన

**జనం వెలుగు, నిజామాబాద్, ఫిబ్రవరి 19:** కోటగిరిలో బాలుర మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం పోతంగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. రెసిడెన్షియల్ స్కూల్ లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తరగతి గదులు, ఇతర సదుపాయాలు అందుబాటులో ఉన్నాయా అని పరిశీలించారు. ఆంగ్ల మాధ్యమంలో బోధన జరుగుతుండగా, సరిపడా ఫ్యాకల్టీ ఉన్నారా అని ప్రిన్సిపాల్ డాక్టర్ మొహమ్మద్ ముబీన్ ను అడిగి తెలుసుకున్నారు. కిచెన్, డైనింగ్ హాల్, స్టోర్ రూంలను సందర్శించి, బియ్యం నిల్వలు, కూరగాయల నాణ్యతను, సరుకుల స్టాక్ ను పరిశీలించారు. వంట నూనె, పాలు, కోడిగుడ్ల నాణ్యత పరిశీలించిన కలెక్టర్, కాల పరిమితి ముగిసిన వాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ వినియోగించకూడదని నిర్వాహకులకు సూచించారు. పాఠశాల సముదాయాన్ని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఆహార పదార్థాలు కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. మెనూ పట్టికను పరిశీలించి, విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని సూచించారు. అనంతరం కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు పోతంగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలను పరిశీలించారు. స్థానికంగా నిర్వహిస్తున్న రక్త పరీక్షలు, రోగులకు అందిస్తున్న చికిత్సల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోజు ఎంత మంది రోగులు చికిత్స కోసం ఆసుపత్రికి వస్తున్నారనే వివరాలను రిజిస్టర్లో పరిశీలించారు. అన్ని



రకాల మందులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని వైద్యులకు సూచించారు. రోగులను పలుకరించి వారికి మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయా, పీ.హెచ్.సీ లోనే ఔషధాలను అందిస్తున్నారా అని ఆరా తీశారు. సమయ పాలన పాటిస్తూ అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని మెడికల్ ఆఫీసర్ కు, సిబ్బందికి సూచించారు. కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు.

## ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

**జనం వెలుగు, రుద్రూర్, ఫిబ్రవరి 19:–** మరాఠ యోధుడు, హిందూ సామ్రాట్, మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదురించిన ధీరుడు శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ 395 వ జయంతి వేడుకలను బుధవారం రుద్రూర్ మండల కేంద్రంలోని శ్రీ చత్రపతి శివాజీ చౌక్ వద్ద ఘనంగా నిర్వహించారు. హిందూ సంఘాలు, ఆయా పార్టీ నాయకులు అందరూ కలిసికట్టుగా జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. బస్టాండ్ ప్రాంగణంలో ఉన్న చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలు వేసి జయంతి వేడుకలను ఘనంగా అనంతరం గ్రామంలోని ప్రధాన విధుల గుండా ర్యాలీ నిర్వహించారు. దీంతోపాటు మండలంలోని అంబం, రాయకూర్, అక్బర్ నగర్ తో పాటు ఆయా గ్రామాల్లో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. రుద్రూర్ మండల కేంద్రంలో చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ సుందరీ కరణ కోసం గ్రామ పెద్దలు విరాళాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ ఇందురి చంద్ర శేఖర్, హిందూ సంఘాల నాయకులు ప్రశాంత్ గౌడ్,మురళీ, గణేష్, ఇందూర్ కార్తీక్, కటికే రామ్ రాజ్, వడ్ల సాయినాథ్, అనీల్, యువకులు, చిన్నారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# స్వర్ణకార యువకుల ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ జయంతి ఘనంగా నిర్వహింపు

**జనం వెలుగు, నందిపేట్:–** నందిపేట మండల కేంద్రంలో స్వర్ణకార యువకుల ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ జయంతి వేడుకలు ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ, చత్రపతి శివాజీ మహారాజ్ చిన్న వయస్సులోనే అనేక యుద్ధాల్లో పాల్గొని మొగుల్ సామ్రాజ్యాన్ని ఎదిరించి హైందవ స్వరాజ్య స్థాపన కోసం అసమాన పోరాటం సాగించిన గొప్ప వీరుడని ప్రశంసించారు. శివాజీ మహారాజ్ త్యాగం, ధైర్యం ప్రతి ఒక్కరికీ ప్రేరణనిచ్చేలా ఉంటుందని, యువత ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని నరేష్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జయంతి వేడుకల్లో పెద్ద ఎత్తున నాయకులు, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపులో జై భవాని, వీర శివాజీ నినాదాలతో గగనమేరిగింది. ఈ వేడుకల్లో నరేష్, బ్రహ్మయ్య, వినోద్, శ్రీకాంత్, రమేష్, శివ, రాజు, వంశీ, దత్తు తదితరులు పాల్గొని శివాజీ మహారాజ్ కు ఘనంగా నివాళులు అర్పించారు.



## రాత్రికి రాత్రే సీఈసీ ఎంపిక చేయడం సరికాదంటున్న రాహుల్

**జనం వెలుగు, న్యూఢిల్లీ:–** భారత ప్రధాన ఎన్నికల కమిషన్‌గా జ్ఞానేశ్ కుమార్ ఎంపికైన కొద్ది గంటలకే ఎంపిక కమిటీలో సభ్యుడైన విపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు చేశారు. సీఈసీ ఎంపికపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్‌పై విచారణ జరుగుతుండగానే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్‌షా అర్ధరాత్రి వేళ నిర్ణయం తీసుకోవడం అగౌరవ ప్రదమైన చర్య అవుతుందన్నారు. సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా రాహుల్ తన అసంతృప్తిని వ్యక్తం చేశారు. సీఈసీ ఎంపిక కమిటీ సమావేశంలో మోదీ, అమిత్‌షాకు అభ్యంతరాల నివేదకను అందజేశాను. కార్యనిర్వాహక వర్గం జోక్యం లేని స్వతంత్ర ఎలక్షన్ కమిషన్‌లో ఎన్నికల సంఘం కమిషనర్, ప్రధాన ఎన్నికల కమిషన్‌ను ఎంపిక చేసే ప్రక్రియ కీలకం. ఎంపిక కమిటీ నుంచి సీజేఐను తొలగించడం ద్వారా మోదీ ప్రభుత్వం సుప్రీంకోర్టు ఆదేశాలను ఉల్లంఘించింది. ఇది ఎన్నికల ప్రక్రియ సమగ్రతపై లక్షలాది మంది ఓటర్ల ఆందోళనకు కారణమవుతోంది అని రాహుల్ అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, జాతి నిర్మాతల సిద్ధాంతాలకు కట్టుబడటం, ప్రభుత్వాన్ని జవాబు దారీని చేయాల్సిన బాధ్యత ఒక ప్రతిపక్ష నేతగా తనకు ఉందని రాహుల్ చెప్పారు. కమిటీ కూర్పు, ప్రక్రియను సుప్రీంకోర్టులో సవాలు చేస్తూ వేసిన పిటిషన్‌పై మరో 48 గంటల్లోనే విచారణ జరగాల్సి ఉండగా రాత్రికి రాత్రి ప్రధాని హోం మంత్రి నిర్ణయం తీసుకోవడం సరికాదని అన్నారు.

## రాజన్న సిరిసిల్ల జిల్లాలో కేటీఆర్ టీ స్టాల్ గొడవ..
## కలెక్టర్ ఆదేశంతో బంద్ చేయించిన మున్సిపల్ అధికారులు
## ఆందోళనకు దిగి తెరిపించిన బిఆర్ఎస్ శ్రేణులు

**జనం వెలుగు, సిరిసిల్లా:–** సిరిసిల్లలో కేటీఆర్ టీ స్టాల్ వివాదాస్పదంగా మారింది. అధికారులకు టిఆర్ఎస్ శ్రేణుల మధ్య ఆందోళనకు దారి తీసింది. సిరిసిల్ల బతుకమ్మ ఘాట్ వద్ద కేటిఆర్ పోటో పేరుతో ఏర్పాటు చేసిన కేటిఆర్ టీ స్టాల్ కు ట్రేడ్ లైసెన్స్ లేదని గుర్తించిన అధికారులు బంద్ చేయించారు. బతుకమ్మ ఘాటును సందర్శించిన కలెక్టర్ కేటీఆర్ టీ స్టాల్ కు ట్రేడ్ లైసెన్స్ ఉందా అని ఆరా తీశారు. ట్రేడ్ లైసెన్స్ లేకుంటే మూసివేయాలని మునిసిపల్ అధికారులను ఆదేశించారు. వెంటనే మున్సిపల్ అధికారులు టీ స్టాల్ ను బంద్ చేయించారు. దీంతో చిరు వ్యాపారి అయిన టీ స్టాల్ నిర్వాహకుడు శ్రీనివాస్ కేటీఆర్ ఆవేదనతో ఆందోళన వ్యక్తం చేశారు. కేటిఆర్ పై అభిమానంతో ఆయన పేరుతో టీ స్టాల్ ఏర్పాటు చేసుకుంటే లైసెన్స్ పేరుతో మూసి వేయించారని ఆవేదన వ్యక్తం చేశారు. ట్విట్టర్ వేదికగా అధికారుల తీరుపై కేటిఆర్ సైతం ఆగ్రహం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ శ్రేణులు టీ స్టాల్ వద్దకు చేరుకొని ఆందోళన దిగారు. కలెక్టర్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అధికారుల తీరుపై మండిపడ్డారు. కేటీఆర్ పేరు ఫోటోను తొలగించి మూసివేసిన టీ స్టాల్ ను తెరిపించారు. కేటీఆర్ పేరుతో టీ స్టాల్ ఉండడంతో అధికారుల కండ్లు మండి మూసివేయించారని ఆరోపించారు.

## ఢిల్లీని దాటేసిన భాగ్యనగరం

**జనం వెలుగు, హైదరాబాద్, ఫిబ్రవరి 19:–** హైదరాబాద్ నగరం విశ్వనగరంగా అభివృద్ధి చెందుతోంది. అనేక జాతీయ, అంతర్జాతీయ సంస్థలు నగరంలో పెట్టుబడులు పెడుతున్నాయి. దీంతో వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు హైదరాబాద్‌లో సెటిల్ అవుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు కూడా నగరబాట పడుతున్నారు. నగరంలో మెరుగైన ఉపాధి అవకాశాలు ఉండటంతో సిటీలో సెటిల్ అయ్యేవారి సంఖ్య నానాటికీ పెరుగుతోంది. దీంతో హైదరాబాద్ నగర జన సాంద్రత పెరిగుతోంది. జన సాంద్రత విషయంలో తాజాగా దేశ రాజధాని ఢిల్లీని హైదరాబాద్ వెనక్కి నెట్టింది.తెలంగాణ స్టాటిస్టికల్ అబ్‌స్ట్రాక్ట్ –2024 నివేదిక గణంకాలు వెల్లడించింది. నగరంలో చదరపు కిలోమీటరుకు 18,161 మంది జనాభా సాంద్రత ఉన్నట్లు వెల్లడించింది. ఈ సంఖ్య రాజధాని ఢిల్లీలో చదరపు కిలోమీటరుకు 11,313 మాత్రమే ఉన్నట్లు పేర్కొంది. జన సాంద్రత విషయంలో ఇండియాలో ముంబై తొలి స్థానంలో ఉంది. అక్కడ చదరపు కిలోమీటరుకు 28,508 ఉన్నట్లు గణాంకాల ద్వారా వెల్లడైంది. ప్రపంచంలో అత్యంత జనసాంద్రత కలిగిన నగరంగా ఫిలిప్పీన్స్‌లోని మనీలా నిలిచింది. అక్కడ ఒక చదరపు కిలోమీటరులో 43,079 మంది నివసిస్తున్నారు.అయితే వేగవంతమైన పట్టణీకరణ ఓ సవాల్ లాంటిదేనని నిపుణులు అంటున్నారు. అది రెండు వైపులా పదును ఉన్న కత్తి లాంటిందని చెబుతున్నారు. జనాభా పెరుగుదలతో ఓ వైపు హైదరాబాద్ నగరం వృద్ధి పథంలోకి వెళ్తున్నా.. అదే సమయంలో అందుకు అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించటం ప్రభుత్వానికి శక్తికి మించిన పని అంటున్నారు. పెరుగుతున్న జనాభా మౌలిక సదుపాయాలు, ప్రజా సేవలు, ఇండ్ల నిర్మాణంపై ఒత్తిడిని పెంచుతాయని చెబుతున్నారు. ఇదిలా ఉండగా.. ఓ వైపు హైదరాబాద్ నగరంలో జన సాంద్రత పెరుగుతుండగా.. తెలంగాణలో మాత్రం పరిస్థితి వేరుగా ఉంది. 2011 జనాభా లెక్కల డేటా ప్రకారం.. రాష్ట్ర జనాభా 3.5 కోట్లుగా ఉంది. తెలంగాణ మొత్తం 1,12,077 చదరపు కిలోమీటర్ల భౌగోళిక విస్తీర్ణాన్ని కలిగి ఉంది. చదరపు కిలోమీటరుకు 312 మంది జనాభా సాంద్రతను కలిగి ఉంది. 2031 నాటికి ఇది మరింత తగ్గే ఛాన్స్ ఉందని నిపుణులు చెబుతున్నారు. రాష్ట్రంలో యువ జనాభా కూడా తగ్గుతున్నట్లు అంచనా వేస్తున్నారు. 2031 నాటికి 39 ఏళ్ల వయస్సు లోపు ఉన్నవారి జనాభా 0.23 శాతం తగ్గే ఛాన్స్ ఉందని అంటున్నారు. అదే సమయంలో 40 ఏళ్లు పైబడిన వారి సంఖ్య పెరుగుతుందని.. దీని కారణంగా రాష్ట్రంలో వృద్ధ జనాభా పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఈ అంశం ఇప్పుడు ఆందోళన కలిగిస్తోంది.

## చింరాజ్ పల్లిలో ఘనంగా శివాజీ జయంతి వేడుకలు

**జనం వెలుగు, నందిపేట్:** మండలంలోని చింరాజ్ పల్లి గ్రామంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచులు తోట గణేష్, రాజేండ్ల రాజు గ్రామ పెద్దలు నన్నం సాయిలు బెల్గుల మోహన్ యువకులు తోట ముత్తెన్న గడ్డం ప్రశాంత్ తోకల సందీప్ బెల్గుల సాయరెడ్డి కాశ రాఘవేంద్ర కండెల సాయినాథ్ గణేష్,విజయ్ స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## వరి తడి–పొడి విధానం ద్వారా సాగునీటి ఆదా

**జనం వెలుగు, సంగారెడ్డి :–** వరి తడి పొడి విధానం పాటిస్తే సాగునీరు ఆదా అవుతుందని డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ప్రతినిధులు మచ్చేందర్, నిఖిల్ అన్నారు. సంగారెడ్డి జిల్లా కంది మండలం చెర్లగూడెం గ్రామంలో వరి పంటలో నీటి యాజమాన్య పద్ధతులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రైతులకు డ్రమ సీడర్, DSR పద్ధతులపై రైతులకు అవగాహన కలిగించడం జరిగింది. వరి సాగులో నీటిని ఆదా చేసుకునే పద్ధతులను రైతులు అమలు చేసుకోవాలని వరిలో కలుపు తొలగించిన తర్వాత పొట్ట దశ వచ్చే సమయం వరకు ఎక్కువ నీరు అవసరం ఉండదని సూచించారు. నీరు వృధా కాకుండా యగసంగి పంటలో పంట చివరి దశ వరకు పోలలకు సాగు నీరు అందించవచ్చు. (AWD) పైపులను పొలం గట్టునుంచి మీటర్ లోపల రంధ్రాలు భూమికి సమాంతరంగా మునిగిపోయేల అమర్చకోవాలని. తేలిపారు. క్షేత్రస్థాయిలో అవగాహణతో పాటు రైతులకు (AWD) పైపులను ఉచితంగా అందజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో గ్రామరైతులు, బుచ్చిరెడ్డి, భవాని, కిష్టయ్య, భవాని, కృష్ణారెడ్డి, నరేందర్ రెడ్డి, నరేష్ గౌడ్, చంద్రమోతి, రాములు, రాంచందర్, తదితర రైతులు పాల్గోనడం జరిగింది.

